## ENADU DAILY (Telgu News Paper) Date: 09-10-2012

Shri S.C. Joshi, Director, Institute of Wood Science & Technology Bangalore, meeting with concerned officials and people representatives in connection with information on “influence of mining in Tumkur District of Karnataka”



గనుల సమీక్షా సమావేశంలో ఉన్నతాధికారులు

### తుమకూరు జిల్లాలో గనుల ప్రభావంపై భేటీ

తుమకూరు, అక్టోబరు 9 (న్యూస్‌టుడే): జిల్లాలో అధికంగా మైనింగ్ జరుగుతున్న చిక్కనాయకనహళ్లి, తిపటూరు, గుబ్బి తాలూకాల్లోని ప్రజలు,ప్రకృతి, జీవన పరిస్థితులు, వసతుల కల్పనకు చేపట్టిన పథకాల గురించి సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, సేవాసంస్థల ప్రతినిధులతో కేరళ రాష్ట్రానికి చెందిన ఉడ్ అండ్ సైన్సు టెక్నాలజీ డైరెక్టర్ ఎస్.సి.జోషి సమావేశమై సమగ్ర వివరాలు సేకరించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో సమావేశమైన ముగ్గురు ప్రతినిధుల బృందం జిల్లాలోని మూడు తాలూకాల్లోని మైనింగ్ ప్రాంతాల్లో ప్రజలు, ప్రకృతికి కలిగిన నష్టం తదితరాల వివరాలు సేకరించారు. రాష్ట్రంలోని బళ్లారి, చిత్రదుర్గం, తుమకూరు జిల్లాల్లో గనుల ప్రాంతాల్లోని వివరాలను సేకరించామని, ఇప్పటికే బళ్లారి, చిత్రదుర్గం జిల్లాలో తనిఖీలు పూర్తిచేశామని జోషీ తెలిపారు. మూడు జిల్లాలో గనుల వల్ల దెబ్బతిన్న ప్రాంతాల్లో పునరవాసం, పునర్నిర్మాణం కోసం ఉద్దేశించిన రూ. 10వేల కోట్ల పథకంలో బళ్లారి జిల్లాకు 70.23 శాతం, చిత్రదుర్గం, 17.70 శాతం, తుమకూరు 10 శాతం కేటాయించామని చెప్పారు. అయితే జిల్లాకు రూ. వెయ్యి కోట్లు చాలవని మరింత నిధులు కేటాయించాల్సిందిగా సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులు అభిప్రాయపడ్డారు. జిల్లాలోని చిక్కనాయకనహళ్లి తాలూకాలో భారీగా అక్రమ తవ్వకాల వల్ల అక్కడి ప్రజలు, పశువులు, ఆరోగ్య, విద్య, అటవీ పరిసరాలు, రైతుల పంట నష్టాల గురించి కలెక్టర్ ఆర్.కె.రాజు, ఎమ్మెల్యే సురేశ్‌బాబు తనిఖీ బృందానికి వివరించారు. తిపటూరు, మూడు తాలూకాల్లోని మొత్తం 54 మైనింగ్ ప్రాంతాల్లో 2,678 హెక్టార్లలో తవ్వకాలు జరిగాయని, ఇందులో ఇనుముతో పాటు బంగారం, మాంగనీస్, కంకర తదితరాల కోసం కూడా మైనింగ్ జరిగినట్లు వివరించారు. జిల్లాలో మొత్తం ఆరు ప్రాంతాల్లో 114717 హెక్టార్లలో మైనింగ్ సాగుతోందని తెలిపారు. జిల్లాలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించాలని ఎమ్మెల్యే కోరారు. సమావేశంలో జడ్పీ సి.ఇ.ఓ. గోవిందరాజు, ఎస్పీ సురేష్, తిపటూరు ఏసీ శిల్పా తదితరులు పాల్గొన్నారు.